## బండి సంజయ్ జన్మదిన వేడుకలు




# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 13 జూలై-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## కలం కార్మికులపై కాంగ్రెస్ కక్ష!




# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్, జూలై 12 : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. నీళ్లు అడిగితే నెత్తురు చల్లుతా అంటవా.. రక్త పిశాచీ అంటూ మండిపడ్డారు. ఇంకా తీరలేదా మీ రక్తదాహం ? 60 ఏండ్లు పీడించి తెలంగాణ నెత్తురు తాగారు కదా.. సరిపోలేదా? తెలంగాణ రక్తం రుచిమరిగిన తోడేలు కాంగ్రెస్ పార్టీకి ఇం కెంత రక్తం కావాలి? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ పిల్లల్ని పిట్టల్ని కాల్చినట్టు కాల్చిపారేసి ఎన్ కౌంటర్ల పేరుతో నెత్తుటేళ్లు పారించిన నరహంతకులు మీరు అంటూ కాంగ్రెస్ నాయకులపై కేటీఆర్ మండిపడ్డారు. 1952లో ఏడుగురు యువకులను కాల్చిచంపి రక్తం కళ్లజూసిన రాక్షసులు మీరు.. 1969లో 369 మంది ముద్దు బిడ్డలపై తూటాలు కురిపించి రక్తం పారించిన ఖూనీకోర్లు మీరు.. మలిదశ పోరాటంలో వేయిమందిని బలితీసు కున్న మృగాలు మీరు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతులు తెలంగాణ బిడ్డల రక్తంతో తడిచినై..! కాంగ్రెస్ రక్కసి

# జర్నలిస్టుల సమస్యలపై పోరుబాట

- నేడు అన్ని కలెక్టరేట్ల వద్ద నిరసన : టీడబ్ల్యూజేఎఫ్
- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

హైదరాబాద్, జూలై 12 : వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పోరుబాట పట్టినట్టు సంఘం రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పీ రాంచందర్, ప్రధాన కార్యదర్శి బీ బసవపున్నయ్య తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, అందులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని మండిపడ్డారు. ఒకే యూనియన్‌కు చెందిన వారిని అక్రిడిటేషన్ కమిటీల్లో నియమించడంతో వివక్ష చూపిస్తున్నారని ఆరోపించా రు. గత 40 ఏండ్లుగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేదని వాపోయారు. వెంటనే ఆ ప్రక్రియను ప్రారంభించి, త్వరితగతిన పూర్తిచేయా లని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ, మెట్రోలో కూడా జర్నలిస్టులకు ఉచిత ప్రయాణాన్ని ఇవ్వాలని కోరారు.రైల్వే పాసులను పునరుద్ధరించేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నిరసన కార్యక్ర మాన్ని చేపడుతున్న ట్టు వెల్లడించారు. జిల్లాల్లోని కలెక్టరేట్ల తోపాటు హైదరాబాద్‌లోని సమా చార, పౌరసంబంధాలశాఖ కార్యాల యం వద్ద ఉదయం 11 గంటలకు నిరసన తెలుపుతున్నట్టు తెలిపారు. ఫెడరేషన్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అబద్ధాల్లో రేవంత్ రెడ్డితో పోటీ పడలేం

### హరీశ్ రావు



హైదరాబాద్, జూలై 12 : రైతుల పంట పొలాల్లో నీళ్లు పారించండి ముఖ్యమంత్రి అంటే మా రక్తాన్ని పారిస్తా అని రేవంత్ రెడ్డి మాట్లాడు తున్నాడు. ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన బాధ్యతేనా..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నీళ్లు కావాలని మేం అడిగితే రక్తం కావాలె అని రేవంత్ రెడ్డి అడుగుతు న్నడు. సరే నీకు రక్తం కావాలంటే కూడా ఇస్తం.. మేమేం వెనుకాడేటోళ్లం కాదు.. నీకు నీళ్లివ్వడానికి అడ్డమైతే మేం రక్తం ఇవ్వడానికి కూడా మేం సిద్దంగా ఉన్నామ న్నారు. సీఎం రేవంత్ భాష శాడిస్ట్ మాట్లాడే భాషలా ఉన్నాయన్నారు.అబద్ధాల్లో రేవంత్ రెడ్డితో పోటీ పడలేం.. సీఎం మాటలు వింటే ఆయనలో ఒక సైకో కనిపిస్తున్నారు. పొలాల్లో నీళ్లు పారించమంటే బూతులు పారిస్తున్నారు. మిగతా 3లో..

## భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి




- ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలి..
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మిగతా 3లో..

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు



న్యూఢిల్లీ, జూలై 12 : కేంద్రంలోని మోదీ సర్కార్ భారత రక్షణ ఉత్పత్తుల విధానంలో కీలక మార్పులు చేయబోతున్నది! క్షిపణుల తయారీ ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన 'అస్త్రా మార్క్-2' క్షిపణి తయారీ కోసం ప్రైవేట్ సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించే

## నీటి తండ్లాటలో ఓడిన అన్నదాత

### సిరిసిల్ల జిల్లా పోతుగల్‌లో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ముస్తాబాద్, జూలై 12 : అప్పుల బాధతో ఓ రైతు ఉరేసుకుని ఆత్మహ త్య చేసుకున్నాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌మండలం పోతుగల్‌లో చోటు చేసుకున్నది.ఎస్సై జ్యోతి కథనం ప్రకారం..గ్రామానికి చెందిన ఈరవేణి పర్శ రాములు (42)కొద్దిపాటి పొలంలో అప్పు చేసి బోర్లు వేసినా ఆశించిన నీరు పడలేదు.మరికొంత అప్పుచేసి కొడుకును ఉపాధికోసం కువైట్ పంపించగా, అక్కడ సరైన పనిలేక మూడు నెలలకే తిరిగొచ్చాడు. 13లక్షలు తీర్చ లేక జీవితంపై విరక్తి చెందిన పర్శ రాములు శనివారం ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.

## కాళేశ్వరం నీటిని విడుదల చేయండి..

- సీఎం రేవంత్ రెడ్డికి రామచందర్‌రావు లేఖ




హైదరాబాద్, జూలై 12 :కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. బ్యారేజీల పునరుద్ధరణను గాలికి వదిలేశారని మండిపడ్డారు. చీఫ్‌జూా సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవ డం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని అన్నారు. చీఫ్‌జూా నివేదిక అడ్డుపెట్టుకుని ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నా రని అన్నారు. మేడిగడ్డలో నీటిని నిల్వచేయకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోవచ్చని తెలిపారు. రాజకీ యాలు పక్కనబెట్టి ప్రజల కోసం కాళేశ్వరం నీటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి రామచందర్‌రావు లేఖ రాశారు.ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రామచందర్ రావు విమర్శించారు. దీనివల్ల రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మిగతా 3లో..

# కాంగ్రెస్ ద్రోహాన్ని మరువం.. ఇండియా కూటమిలో చేరం

### తేల్చి చెప్పిన డీఎంకే



చెన్నై, జూలై 12 : ఇండియా కూటమిలో విభేదాలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. తాజాగా వీసీకే పార్టీ చీఫ్ తోల్ తిరుమావళవన్ తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని అధికార టీవీకే, విపక్ష డీఎంకే పార్టీలను జాతీయ ప్రతిపక్ష కూటమిలోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్‌తో డీఎంకే తెగదెంపులు చేసుకున్న క్రమంలో రెండు పార్టీల మధ్యన సయోధ్య కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌ల మాదిరి రాజీ ఏర్పాటును ఆయన ఈ సందర్భంగా ప్రతిపాదించారు. అక్కడ కూడా రాష్ట్ర స్థాయిలో కూటమి పార్టీలు శత్రువులుగా ఉన్నప్పటికీ కేంద్రం స్థాయిలో ఇండియా కూటమిలో మాత్రం మిత్రపక్షాలుగా ఉంటున్నాయి. అక్కడ మాదిరిగానే తమిళనాడులో కూడా అధికార (టీవీకే, కాంగ్రెస్)-విపక్ష డీఎంకేలు కొనసాగించవచ్చునని సూచించారు. ఈ ప్రతిపాదనకు కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది. రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి రాజకీయాలు వేరువేరని, కేంద్రంలో బీజేపీని ఎదుర్కోవాలంటే కూటమి పటిష్ఠంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. అయితే ఈ సూచనను డీఎంకే నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.ఇటీవల జరిగిన తమిళనాడు

## రాజకీయాలు కాదు..సాగు నీళ్లు కావాలి

### సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని



హైదరాబాద్, జూలై 12: రాష్ట్రం లో రాజకీయ జగడాలు మాని రైతులకు సాగు నీటిని అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని మిగతా 3లో..

# సర్కార్‌పై నిరుద్యోగుల రణభేరి..




- ఈ నెల 15న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా
- లక్షలాదిగా తరలిరావాలని నిరుద్యోగ జేఏసీ పిలుపు
- 20వేల పోలీసు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- వయోపరిమితి పెంపు, జీవో46 రద్దుకు పోరాటం

హైదరాబాద్, జూలై 12: రాష్ట్రంలో ఏటా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పిన కాంగ్రెస్‌పై నిరుద్యోగులు జంగ్ సైరన్ మోగించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో భారీ నిరుద్యోగ రణభేరి నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం మిగతా 3లో..

## రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట..



మిగతా 4లో..

## షాబాద్ ఘటనకు రేవంత్‌దే బాధ్యత

- ప్రభుత్వ వైఫల్యంతోనే ఈ దారుణం
- పోలీస్ అధికారులది బాధ్యతారాహిత్యం
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ ఫైర్



మిగతా 4లో..


# ఘనంగా నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి జన్మదిన వేడుకలు



### వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండేపల్లి గ్రామంలోని వయోవృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు, కొండూరి రవీందర్ రావు రైతుల సంక్షేమం, సహకార రంగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న వ్యక్తి కొండూరి రవీందర్ రావు అని ప్రశంసించారు. కొండూరి రవీందర్‌రావు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు, రైతులకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజాబింకర్ రాజన్న, బండి దేవదాస్, కోడి అంతయ్య, మాట్ల మధు, పూర్మనీ రాజశేఖర్ రెడ్డి, సిలివేరీ చిరంజీవి, సురభి నవీన్ రావు, శ్యాగ దేవేందర్, ఇమ్మానినేని అమర్రావు, శ్రీకాంత్ రెడ్డి, బండి దేవేందర్, మోత మహేష్, మీసాల కృష్ణ, ఆత్మకూరి అనిల్, ముత్యం రెడ్డి, అల్వాల సాయిరాం, నరేష్, నాగేశ్వర రావు, జీవన్, సురేష్, కందుకూరు రామ గౌడ్, భాస్కర్, తిరుపతి, బాబు పాల్గొన్నారు.

# చిరంజీవి అభిమాని కుటుంబానికి ఆర్థిక సాయం..



**బలగం టీవీ, ఇల్లంకుంట:**
ఇల్లంతకుంట మండలం రామోజీపేటలో శనివారం హృదయాన్ని కదిలించే సేవా కార్యక్రమం నిర్వహించారు. కమలాపూర్ మండలానికి చెందిన దివంగత చిరంజీవి అభిమాని కిరణ్ కుమార్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ప్రతి సంవత్సరం అందిస్తున్న రూ.20 వేల విద్యా సహాయాన్ని ఈ ఏడాది కూడా ఆయన భార్య స్వప్నకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. దివంగత కిరణ్ కుమార్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారి విద్యాభ్యాసానికి చేయూతగా ప్రతి ఏడాది ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు బసవరాజ్ శ్రీనివాస్ తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజం బాధ్యత అని ఈ సందర్భంగా వి. హనుమంతరావు పేర్కొన్నారు. బసవరాజు శ్రీనివాస్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, నాయకులు జనగామ నాగరాజు, అరుణ్ తేజ చారి, మిడిదొడ్డి కపిల్ మాధవ్, గాలిపెల్లి కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

# మేనమామను హత్య చేసిన మేనల్లుడు..

### ఆస్తి కోసం హత్య.. నిందితుడు అరెస్ట్
### సిరిసిల్ల టౌన్ సిఐ శ్రీనివాస్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
మద్యం వ్యసనానికి బానిసై, జల్సాలకు అలవాటు పడిన ఓ మేనల్లుడు, ఆస్తిపై ఆశతో కన్న మేనమామనే అతి కిరాతకంగా హతమార్చిన ఘటన సిరిసిల్లలో తీవ్ర కలకలం రేపింది. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడకు చెందిన పుప్పాల శ్రీకాంత్ (35), మద్యానికి బానిసై జల్సాల కోసం నిత్యం గొడవలకు దిగేవాడని అన్నారు. ఐదు నెలల క్రితం తనను మందలించినందుకు మేనమామ రాగుల ఎల్లయ్యపై కక్ష పెంచుకున్నాడని, ఎల్లయ్యకు భార్య, పిల్లలు లేరని గ్రహించిన శ్రీకాంత్, అతన్ని చంపితే ఆ ఇల్లు తనకు దక్కుతుందని, దాన్ని అమ్మి జల్సాలు చేయవచ్చని పక్కా ప్లాన్ వేశాడని అన్నారు. 4న మేనమామ ఎల్లయ్యను నమ్మించి పెద్దూరు శివారుకు తీసుకెళ్లి మద్యం తాగించి, మత్తులో ఉండగా గొంతు నులిమి చంపేందుకు ప్రయత్నించగా, బాధితుడు ప్రతిఘటించడంతో బండరాయితో తలపై బలంగా కొట్టి హతమార్చాడని అన్నారు. మృతదేహంపై బట్టలు కప్పి పరారైన నిందితుడు, హైదరాబాద్‌కు పారిపోయే ప్రయత్నంలో ఉండగా ఎల్లమ్మ చౌక్ వద్ద పోలీసులకు దొరకగా, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు..



**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి అలాగే మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి, జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో ఉన్నత స్థితిలో నిలవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనమును, పండ్లను అందించారు. అలాగే మహిళా మోర్చా ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దుంపెన స్రవంతి, మండల కార్యదర్శి చింతల లహరి, బూత్ అధ్యక్షురాలు తేజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాష్ట్రంలో భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూముల రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలువురు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. రీ సర్వే పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, ఆయా జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాల పై ఆరా తీశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించామని తెలిపారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థ వంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పా రు. సర్వే విధులకు ముందుకు రాని లైసెన్స్ సర్వేయర్లకు సమాచారం చేరవేసి.. ముందుకు రాని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, మట్టి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోగా రెసిడెన్షియల్ బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో భూముల రీ సర్వే షెడ్యూల్ ప్రకారం సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దానికి కావలసిన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశించారు. నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని, దాని సిబ్బందిని సైతం భూముల రీ సర్వే లో వినియోగించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సర్వే ఏడీ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**బలగం టీవీ, బోయినిపల్లి:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు పురస్కరించుకుని శనివారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణకు తమ అంకిత భావాన్ని చాటుతూ మొక్కలు నాటి బండి సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, అవినీతి మరియు కుటుంబ పాలనకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న ధైర్యవంతుడైన నాయకుడు బండి సంజయ్ కుమార్. సాధారణ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగిన ఆయన జీవితం ప్రతి బీజేపీ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేస్తున్న పోరాటం చిరస్మరణీయం అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావడానికి ఆయన నాయకత్వం కీలక శక్తిగా నిలుస్తోందని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి, మరెన్నో సంవత్సరాలు దేశసేవ, సమాజసేవ చేసే శక్తిని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, స్థంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్య దర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు అన్నిమల్ల మోహన్ బాబు, పసికంటి వెంకటేష్, కందారపు వెంకటేష్, ఇల్లందుల బాలయ్య, కిసాన్మోర్చ మండల అధ్యక్షులు జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, యువమోర్చ మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్రరెడ్డి, సీనియర్ నాయకులు భోగోజీ గంగాధర్ చారి, మినుకుల శ్రీనివాస్, సారంపల్లి రాజు, అమీర్శెట్టి గంగయ్య, తుమ్మనపల్లి కిరణ్ కుమార్, చిలుమూల రమేష్, భాస్కర్ రెడ్డి, కదిరె నాగరాజు, కళ్యాణం అనిల్ కుమార్, శేఖర్, నిఖిల్, ప్రసాద్, రజినీకాంత్, సాయికుమార్, అఖిల్, రమేష్, పాల్గొన్నారు.

# పెన్నులు, పెన్సిల్లు నోట్ బుక్‌లు పంపిణీ..

**బలగం టీవీ, బోయినిపల్లి:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక మరియు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు పెన్సిల్ లను శనివారం బిజెపి నాయకులు మానువాడ గ్రామానికి చెందిన జనగం లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ జనగం రమ-లక్ష్మణ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ కన్నుమూత..

### పాత్రికేయ రంగానికి తీరని లోటు..



**బలగం టీవీ, బోయినిపల్లి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్ శనివారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మరణం పాత్రికేయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం రోజున సాయంత్రం సుమారు 5:30 గంటలకు ఆయనకు కరీంనగర్‌లోనీ ఓ ఆసుపత్రిలో చికిత్స చేస్తుండగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నిర్భయంగా, నిష్పాక్షికంగా వార్తలను ప్రజలకు అందించడంలో గజ్జెల శ్రీనివాస్ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పేర్కొంటూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గజ్జెల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థించారు. జర్నలిస్ట్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరారు. శ్రీనివాస్ కు భార్య అమృత, కూతుర్లు భార్గవి (16), సాయి శరణ్య (12)సృజన్ (7) లు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# దత్తాత్రేయ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



**హైదరాబాద్, జూలై 12:** కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు. మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

## (మొదటిపేజీ తరువాయి)

# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

కోరలకు తెలంగాణ నెత్తుటి మరకలు అంటినై అని వ్యాఖ్యానిం చా రు. నీకు మా రక్తం ఎంత కావాలంటే అంత పంపిస్తాం..కానీ, నువ్వు రైతులకు నీళ్లు ఇవ్వు అని సూచించారు. పేగులు తెగేదాకా రాష్ట్రం కోసం కొట్లాడిన వాళ్లం.. రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నా మని కేటీఆర్ స్పష్టం చేశారు. నీళ్లలో నిప్పులు పుట్టించి జలసాధన పోరాటాలు చేసిన వాళ్ల మని తెలిపారు. నెత్తురు ఇస్తేనే.. నీళ్లు ఇస్తాం అని కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతుంటే మా నెత్తురు ధారపోస్తామని తెలిపారు. మీ రక్తదాహం తీర్చుకోని.. ఎండుతున్న పొలాల జలదాహం తీర్చండని సూచించారు.

# కాళేశ్వరం నీటిని విడుదల చేయండి..

ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటినా ఎన్‌డీఎస్ఏ సిఫారసులను అమలు చేయలేదని విమర్శించారు. బ్యారేజీ పునరుద్ధరణ పునులను రెండేళ్లలోనే పూర్తి చేయవచ్చని నిపుణులు సూచించినప్పటికీ.. ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. దీని ఫలితంగా మూడు బ్యారేజీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదని పేర్కొన్నారు. గోదావరి జలాల్లో సుమారు 200 టీఎంసీల నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కాళేశ్వరం పునరుద్ధరణ బాధ్యతను ఎన్‌డీఎస్ఏ కమిటీపై నెట్టేయడాన్ని సైతం రామచందర్‌రావు లేఖలో తప్పుబట్టారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ మార్గదర్శకాలు మాత్రమే చేస్తుందని.. పునరుద్ధరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ కమిటీపై బాధ్యతను నెట్టేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని మండిపడ్డారు.మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలు

అవకాశముందని, దీనికి ఇండోనేషియా ఆసక్తి కనబర్చినట్టు జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి.ఐకామ్, అదానీ, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ నుంచి బిడ్లు దాఖలయ్యే అవకాశముందని తెలిసింది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఫిరంగి, నౌకాదళ ప్లాట్‌ఫామ్ వంటి రంగాల్లో భారత్ ఇప్పటికే ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించింది. క్షిపణుల రంగాన్ని కూడా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించటం ద్వారా, అస్త్రా మార్క్-2 మొదటి ప్రైవేట్ తయారీ క్షిపణి అవుతుందని వార్తా కథనాలు వెలువడ్డాయి.

# కాంగ్రెస్ ద్రోహాన్ని మరువం.. ఇండియా కూటమిలో చేరం

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తీవ్ర ద్రోహానికి పాల్పడిందని, దానిని మరువలేమని పేర్కొంటూ, రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల మధ్య అలాంటి విధానంలో పనిచేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీనిపై డీఎంకే ఎంపీ గణపతి పీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేవలం ఒకటి రెండు మంత్రి పదవుల కోసం అధికారంలోని టీవీకేతో చేతులు కలపడం ద్వారా తమను కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. తాత్కాలిక ప్రయోజనాల కోసమే ఆ పార్టీ పాకులాడింది తప్ప ఇండియా కూటమి దీర్ఘకాలిక ప్రయోజనాల గురించి ఆలోచించ లేదని, ఇప్పుడు చేసిందంతా చేసి వీసీకేను దూతలా ప్రయోగించి డీఎంకేను దువ్వడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. 'వీసీకే చేసే ప్రతిపాదనను డీఎంకే అంగీకరిస్తుందని నేను భావించడం లేదు. కేరళ, పశ్చిమ బెంగాల్ మోడల్ తమిళనాడులో పనిచేయదు' అని ఆయన పేర్కొన్నారు. డీఎంకే-కాంగ్రెస్ మధ్య ఏర్పడిన విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదని, ఒక వేళ వాటిని పునరుద్ధరించుకోవాలని భావించినా దానికి చాలా సమయం పడుతుందని ఆయన తెలిపారు.

# సర్కార్‌పై నిరుద్యోగుల రణభేరి..




నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి 30 లక్షల మంది ఈ ధర్నాకు హాజరవ్వాలని నిరుద్యోగ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ అధికారం చేపట్టి 31 నెలలు గడుస్తున్నా ఒక్క భారీ నోటిఫికేషన్ ఇవ్వలేదని నిరుద్యోగులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ల పోస్టుల భర్తీ మినహా కాంగ్రెస్ ఇప్పటివరకు చేసిందేమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఈ క్రమంలోనే రణభేరికి పిలుపునిచ్చినట్టు నిరుద్యోగ జేఏసీ ప్రకటించింది. నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

# రాజకీయాలు కాదు..సాగు నీళ్లు కావాలి

ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సీపీఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మూడు రోజు ల రాజకీయ శిక్షణ తరగతుల ముగిం పు సమావేశానికి హాజరై మాట్లాడా రు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి వ్యవసాయానికి ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు కోరితే.. రిజర్వాయర్ కొట్టుకుపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరికాదని అన్నారు. కాళేశ్వరం విషయంలో రాజకీయ నిర్ణయాలు సరికాదని, సీడబ్ల్యూసీ నివేదిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

## రేవంత్‌రెడ్డిది రాక్షస పాలన : దాసోజు

**రజని వాయిస్ : హైదరాబాద్** రైతుల నోట్లో మట్టికొట్టి రక్త చరిత్ర రాయాలనుకొంటున్న రేవంత్‌రెడ్డిది రాక్షస పాలన అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ధ్వజమెత్తారు. నీళ్లు ఇచ్చి పంటలు కాపాడాలని వేడుకుంటున్న రైతులను విస్మరించి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడటం దుర్మార్గమని ఒక ప్రకటనలో మండిపడ్డారు.నీళ్లివ్వమని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుపై అక్కసు వెళ్లగక్కడం.. వారి రక్తం చల్లితే పంటలు పండుతాయని వ్యాఖ్యానించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన మాట లేనా? అని ప్రశ్నించారు. కనీస సభ్యతలేని భాష మాట్లాడేం దుకు నోరెలా వచ్చిం ది? రేవంత్‌రెడ్డీ.. అని పేర్కొన్నారు.




# రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు .ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన పంటలను భద్రంగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించేందుకు అవసరమైన వసతులను దశలవారీగా కల్పిస్తున్నామని అన్నారు.సర్దాపూర్ మార్కెట్ యార్డులో నిర్మించనున్న ప్రహరీ గోడ పూర్తయితే యార్డు భద్రత మరింత బలోపేతం అవడంతో పాటు మార్కెట్ నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు ఉపయోగపడుతుందని అన్నారు . రైతులు, వ్యాపారులు, హమాలీలు తదితరులకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వేలుమల స్వరూప తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నరసయ్య గౌడ్ మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో వసూళ్లా..?




- **మున్సిపల్ వైస్ చెర్మన్ పదవికి రాజీనామా చేయాలి**
- **మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి, ఒక్కొక్కరి వద్ద లక్ష రూపాయలు డిమాండ్ చేసిన బిఆర్ఎస్ మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ మున్సిపల్ వైస్ చెర్మన్ పదవికి రాజీనామా చేయాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ డిమాండ్ చేశారు.సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ మాట్లా డుతూ బీఆర్ఎస్ గత ప్రభుత్వ హయాంలో అలవాటై నట్లుగా దౌర్జన్యాలకు, దోపిడీలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వమని, ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగనివ్వమని అన్నారు . బిఆర్ఎస్ పాలనలో దోచుకున్నది సరిపోలేదా అని ప్రశ్నించినారు. దార్ల సందీప్ వల్ల బాధితులైన వారు ఎవరైనా ఉంటే వెంటనే యెల్లె లక్ష్మీనారాయణను సంప్రదించాలని అన్నారు.సిరిసిల్లలో ఇసుక కొరతకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని, అక్రమంగా లారీల్లో ఇసుకను తరలించింది బిఆర్ఎస్ నాయకులేనని ఆరోపించారు. సిరిసిల్ల ప్రజలంతా అన్నీగమనిస్తున్నారని , త్వరలోనే వీరందరికీ బుద్ధి చెప్తారని అన్నారు.ఇక్కడ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, ఎంసి డైరెక్టర్ కూరపాటి శ్రీశైలం, ఖాజా మొయినుద్దీన్, వెంగళలింగ, లాయక్ సుల్తానా, రుద్ర శ్రీనివాస్, లింగంపల్లి గంగరాజు పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



- **డ్రైవర్ నిర్లక్ష్యం..**
- **భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు..**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు డివైడర్ ను బలంగా ఢీకొట్టింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే బస్సు డివైడర్ ను ఢీ కొట్టినట్లు బస్సులో ఉన్న ప్రయాణికులు తెలిపారు. అతి ప్రమాదకరంగా బస్సును నడుపుతున్న డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు. బస్సు డివైడర్ ను ఢీకొట్టడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

# బండి సంజయ్ జన్మదిన సంబరాలు..



**బలగం టీవీ, గంగాధర:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా గంగాధరమండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మధురా నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. గంగాధర మండల బీజేపీ శాఖ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, కరీంనగర్ పార్లమెంటును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలి పారు.అలాగే, బండి సంజయ్ కుమార్ భగవంతుని ఆశీస్సులతో,ఆయురారోగ్యాలతో, నిండునూరేళ్లు ప్రజాసేవ చేయాలని, మరిన్ని ఉన్నత పదవులు అధి రోహించి, కరీంనగర్ పార్లమెంట్‌తో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిం చారు.గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించి, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న బండి సంజయ్ కుమార్ భవిష్యత్తులో కూడా మండల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద రామానుజం, పెరుక శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్ నారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సదాల భాస్కర్, సర్పంచులు చంద్రారెడ్డి, గుండెల్ని మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీపతి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, జిల్లా నాయకుడు వినుకొండ నరసింహారెడ్డి, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండారపు మధు, ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, చిందం ఆంజనేయులు, హర్ష రాజు, అనిల్, వేముల గంగయ్య, తిరుపతి, సర్వ వినోద్ పాల్గొన్నారు.


# హఠాన్మరణం చాలా బాధాకరం



- **శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం..**
- **తక్షణమే ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**బలగం టివి బోయినిపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గజ్జెల శ్రీనివాస్ సాయంత్రం గుండెపోటుతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని రాత్రి పది గంటలకు భౌతిక కాయన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల (10,000) ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున, అన్ని విధాలుగా ఆదుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



**బలగం టీవీ, తంగళ్ళపల్లి:** ఇందిరమ్మ కాలనీ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను గ్రామ సర్పంచ్ ఆధ్వ ర్యంలో పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గుతోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆడెపు విజయకురూ.43,000, గాజుల సువర్ణకు రూ.60,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సహాయం అందించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే.కే. మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగేలా రాజులకు, అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ సర్పంచ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్, గ్రామ ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఒడ్డెపెల్లి రమ, మందాటి శారదా, కొండ భరత్, శ్రీరామ్ నరేష్, దిడ్డి శ్రీనివాస్, భోగ రంగయ్య, గాలి వీరేశం, మామిడాల రమేష్, బండారి కిషన్, అడిగిప్పుల యమున, జంగంపల్లి భాగ్యలక్ష్మి, దికొండ జ్యోతి, పోతు అనిత తదితరులు పాల్గొన్నారు.

# గంజివాగు హైలేవల్ వంతెన వద్ద సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు..

## స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్



**బలగం టీవీ, బోయినిపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని గంజివాగు హైలేవల్ వంతెన వద్ద సి.సి రోడ్డు నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ (మాల) కమ్యూనిటీ భవనము మరియు గౌడ కమ్యూనిటీ భవనము కోసం నిధులు మంజూరు ఇప్పించవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువీన్ యాదవ్ తో కలిసి సత్యంకు వినతి పత్రం అందజేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య సాధ్యమైనంత వరకు పెంచి, ఇప్పించమని కోరారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించారని అశోక్ గౌడ్ తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొం గాని అశోక్‌గౌడ్‌తోపాటు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

# హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్ ఎందుకూ?

**ప్రొ. దేవరాజు మహారాజు**

ప్రతి జీవి కొన్ని జీవ కణాలతో రూపొందుతుంది. ప్రతి జీవకణం మధ్యలో కేంద్రకం ఉంటుంది. ఈ కేంద్రకంలో సన్నని పోగు ల్లాగా క్రోమోజోములు ఉంటాయి. ఈ క్రోమోజోముల్లోని (ఏటీజీసీఏఏటీఈజీఏటీ జీసీటీ ఏఏ...) జీవ ప్రక్రియల్ని నిర్దేశిస్తాయి, నియంత్రిస్తాయి కూడా. ఈ క్రోమోజోముల సంఖ్య జీవి జీవికీ వేరు వేరుగా ఉంటుంది. ఉదాహరణకు మనిషిలో 46 క్రోమోజోములు ఉంటాయి. ఇవి ప్రతి కణంలోనూ ఉంటా యి. ఒక మిల్లీ మీటరులోని పదివేల వంతు స్థలంలో ఒదిగి ఉంటాయి. అంటే అవి ఎంతటి సూక్ష్మ పరిమాణంలో ఉంటాయో ఊహించుకోవాల్సిందే. ఏ జీవికి ఆ జీవే జన్మిస్తుందని మనకు తెలుసు. అందుకు కారణం అనువంశికతకు సంబంధించిన జన్యు సమాచారం ఇందులో ఉండడమే. మానవ జీవన ప్రక్రియ రసాయన సంకేతాలతో నియంత్రితమై ఉంటాయి. ఆ సంకేతాలు సర్పిలాకారపు డీఎన్ఏలో నిక్షిప్తమై ఉంటాయి. ఒక మానవ జీవకణంలోని రసాయనిక సంకేతం 30 వేల జన్యువులనే ఆదేశాలను కలిగి ఉంటుంది. ప్రతి జన్యువు ప్రదర్శించే జీవన క్రియ వేరు వేరుగా ఉంటుంది. ఈ విధంగా ఒక జాతికి చెందిన జీవకణాలన్నింటిలో గల క్రోమోజోముల, జన్యువుల, రసాయనాలన్నింటినీ కలిపి జీనోమ్ అని అన్నారు. జీనోమ్‌లన్నీ డీఎన్ఏలతో తయారవుతాయి. కాని కొన్ని వైరస్‌ల జీనోమ్ మాత్రం ఆర్ఎన్ఏతో రూపుదిద్దుకుంటుంది. మనిషి జీనోమ్‌లో దాగిన జీవరహస్యాలను అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు చేపట్టిన పరిశోధన కార్యమే ది హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్. హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్ ఆవిర్భావం, లక్ష్యాలు.. 1990లో ప్రారంభమైన ఈ హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్(హెచ్‌జీపీ) జీవశాస్త్ర పరిశోధనల్లో అత్యంత కీలకమైంది. సాహసవంతమైంది, సుదీర్ఘమైంది, ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది. మానవ జాతికి ఎంతో విలువైంది, ప్రాణప్రదమైంది. అణుపరిశోధనా రం గంలో వేల మంది పరిశోధకులు, బిలియన్ల కొద్దీ డబ్బు అవసరమయినట్టుగానే, ఇందులో కూడా అవసరమవుతూ ఉంది. పదిహేనేళ్ల కాలంలో పూర్తి చేయాలనుకున్న ఈ పథకం, అనుకున్న దానికన్నా ముందుగానే వేగవంతంగా పూర్తయ్యింది. హెచ్‌జీపీ అందిస్తున్న వివరాలు చూస్తుంటే, జన్యు శాస్త్రం రాగల ప్రపంచాన్ని అనూహ్యంగా మారబోతూ ఉందన్న అభిప్రాయం దృఢపడుతోంది. డీఎన్ఏ నిర్మాణం, జన్యు సంకేతాలు.. డీఎన్ఏలో అడెనిన్, సైటోసిన్, గ్వానిన్, థైమిన్ అనే న్యూక్లియోటైడ్స్ ఉంటాయి. ఇవి రసాయనిక పదార్థాలు, జన్యు సంకేతాలు, చక్కెర ఫాస్ఫేట్ మిశ్రమంతో మెట్లలాగా ఏర్పడి ఉంటాయి. ఈ నిర్మాణ కణాల్లోని అడెనిన్ ఏ అక్షరంతోనూ, సైటోసిన్ సీ అక్షరంతోనూ, గ్వానిన్ జీ తోనూ, థైమిన్ టీ అక్షరంతోనూ వ్యక్తపరుస్తారు. న్యూక్లియోటైడ్‌లోని అడెనిన్ థైమిన్‌ల రాశి, సైటోసిన్ గ్వానిన్‌ల రాశి సమంగా ఉంటాయి(ఏ = టీ / సీ=జీ). ఈ జంటలను హైడ్రోజన్ కలుపుతుంది. ప్రతి న్యూక్లియోటైడ్ లోనూ చక్కెర అణువూ, ఫాస్ఫరస్ అణువు కలిసి ఉంటాయి. ఏటీసీజీ నాలుగూ వివిధ రకాల జంటలుగా రూపొందుతూ ఉంటాయి. ఇందులో ప్రతి మూడు(ట్రిప్లెట్స్) ఒక్కో రకమైన అమైనో ఆసిడ్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ జతల అమరిక కూడా ఒక్కో జీవిలో ఒక్క రకంగా ఉంటుంది. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే మానవ శరీర నిర్మాణం కేవలం ఈ నాలుగు అక్షరాల పైనే ఆధారపడి ఉంది. జన్యువులపై ఈ నాలుగు అక్షరాల అమరికను తెలిపేదే జన్యు లిపి, అదే జన్యు సంకేతం(జెనెటిక్ కోడ్). ప్రతి మానవ కణంలో 500 కోట్ల న్యూక్లియోటైడ్లు ఉంటాయి. మానవ జీనోమ్‌కు ప్రాతినిధ్యం వహించే ఏటీజీసీ అక్షరాల వరుస క్రమం 10 సెం.మీ పొడవులో 60 లక్షల అక్షరాలు నిక్షిప్తమై ఉంటాయి. మొత్తం జీనోమ్‌ను రాయాలంటే 5 వేల కి.మీ పొడవు అవుతుంది(సుమారు మన కోల్‌కత్తా నుంచి టోక్యోకు మధ్య ఉన్న దూరం). జీనోమ్‌లోని మొత్తం జన్యు సంకేతాల అమరికను చిన్న ప్రింట్‌లో ప్రింట్ చేస్తే, మన టెలిఫోన్ డైరెక్టరీ లాంటి పుస్తకమవు తుంది. వివరంగా చెప్పుకోవాలంటే ఒక్కో పుస్తకం వందల పేజీల చొప్పున 200 పుస్తకాలవుతాయి. ప్రాజెక్టు చారిత్రక నేపథ్యం, తొలి అడుగులు.. హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్ రూపొందించాలని ఉన్నఫళంగా ఎవరికో వచ్చిన ఆలోచన కాదు. 1970లలోనే దీనికి బీజాలు పడ్డాయి. చర్చలు జరుగుతూ వచ్చాయి, అవసరం పెరుగుతూ వచ్చింది. ఆ దిశలో ప్రయోగా లు విజయవంతం అవుతూ వచ్చాయి. అందువల్ల ఇక ప్రాజెక్టుకు రూపకల్పన చేయక తప్పలేదు. 1980లో రికాంబినెంట్ డీఎన్ఏకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగింది. శాస్త్రజ్ఞులు డీఎన్ఏను చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టగలిగారు. మళ్లీ అనేక రకాలుగా కావల్సిన రీతిలో జోడించగలిగారు. ఈ రకంగా 1985లో అమెరికాలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఎనర్జీలో ఈ ప్రాజెక్టు గురించి టూకీగా కొంత చర్చ జరిగింది. అటామిక్ రేడియేషన్‌కి, జెనెటిక్ మ్యుటేషన్‌కి మధ్య కొంత అనుసంధానం జరిగింది. ఈ పనిలో అమెరికా జాతీయ ఆరోగ్య సంస్థ ఉత్సాహం కనబరిచింది. అంతర్జాతీయ సహకారం, హ్యూగో సంస్థ ఏర్పాటు.. అందువల్ల 1990లో అమెరికాలో ఈ ప్రాజెక్ట్‌కు ఒక రూపం లభించింది. ఈ దిశలో ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇజ్రాయిల్, ఇటలీ, జపాన్, మెక్సికో, నెదర్లాండ్స్, రష్యా, స్వీడన్, యునైటెడ్ కింగ్‌డమ్ మొదలైన దేశాలు తమ తమ జీనోమ్ ప్రాజెక్టులు ప్రారంభించాయి. వీటన్నిటి కార్యకలాపాల్ని, పరిశోధనా ఫలితాల్ని ఒక చోటికి తీసుకురావడానికి మరో అంతర్జాతీయ సంస్థ హ్యూమన్ జీనోమ్ ఆర్గనైజేషన్ (హ్యూగో) ఏర్పడింది. ఈ సంస్థలో 50 దేశాల వైజ్ఞానిక ప్రతినిధులు, 16 పరిశోధనా సంస్థలకు చెందిన 1100 మంది జీవశాస్త్ర నిపుణులు, ఎంతోమంది కంప్యూటర్ ఇంజనీర్లు కలిసి పని చేశారు. ఇతర జీవులపై పరిశోధనలు, భవిష్యత్ ఉపయోగాలు.. హెచ్‌జీపీ కేవలం మానవ జీనోమ్ మీదే పనిచేయలేదు. ఇతర జీవుల జీనోమ్ మీద కూడా దృష్టి సారించింది. ఇతర జీవుల జీనోమ్ వివరాలు తెలిస్తేనే కదా మనిషికి, ఇతర ప్రాణులకు తేడా తెలిసేది? ఆ రకంగా ఎలుక జీనోమ్, డ్రోసోఫిలా, నెమటోడ్, ఈస్ట్, ఈశ్చరీషియా కోలి, హీమోఫిలస్ ఇన్ఫ్లుయెంజె అనే రెండు బాక్టీరియాల జీనోమ్ మీదా, మైకోప్లాస్మా జెనిటాలియమ్ అనే మరో సూక్ష్మ జీవి జీనోమ్ మీదా పరిశోధనలు సాగాయి. హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్ట్ విజయవంతమైంది గనుక, ఇక దీనితో ఎన్నో ఉపయోగాలు మానవాళికి అందుబాటులోకి వస్తాయి. వైద్యరంగంలో, మందుల తయా రీలో, క్లినికల్ టెక్నాలజీలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. జీవసాంకేతిక పరిజ్ఞానం పై ఆధారపడ్డ కర్మాగారాలు ఇంకా ఇంకా అభివృద్ధి చెందుతాయి. వ్యవసాయ రంగంలో కొత్త వంగడాలు సృష్టించబడతాయి. ఎనర్జీ ప్రొడ క్షన్, వేస్ట్ కంట్రోల్ బాగా చేయగలుగుతాం. పైగా పర్యావరణ పరిరక్షణకు మరిన్ని మెరుగైన అవకాశాలు లభిస్తాయి. అనువంశికతతో వచ్చే మొండి రోగాలు అదుపులోకి వస్తాయి. ముఖ్యంగా పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్, అల్జీమర్స్ వ్యాధి, రొమ్ము క్యాన్సర్, జీర్ణాశయ క్యాన్సర్, చక్కెర వ్యాధి మొదలైన వాటికి నివారణ సులభమౌతుంది. మనిషి జీవితం మరింత సుఖమయమౌతుంది. ఏ వ్యాధి కారకం ఏ జన్యువులో నిర్మాణం అవుతుంది గనక, ఆ జన్యువును నియంత్రించొచ్చు. వెంటనే నియంత్రిం చలేక పోయినప్పుడు తర్వాతి తరాలలోనైనా తప్పక నియంత్రించొ చ్చు. జీనోమ్ మ్యాప్స్ వల్ల హృద్రోగ సంబంధిత వ్యాధులు, ఆస్తమా, మెదడుకు సంబంధించిన వ్యాధులు ఇవే కాక ఇతర శారీరక సమస్యలు, మానసిక రుగ్మతలు అన్నీ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఇలా జన్యు వైద్యం (జీన్ థెరపీ) రాగల కాలాలలో ప్రాచుర్యం పొందుతుంది. జీవ రహస్యాల ఆవిష్కరణ, ప్రాజెక్టు విజయం.. జీవ సమాచార సంపుటం పూర్త యింది. జీవ రహస్యాల శోధనలో ప్రపంచ శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు విజయవంతమయ్యాయి. మానవ జన్యు సంకేత లిపి (హ్యూమన్ జెనెటిక్ కోడ్) వివరాలను శాస్త్రవేత్తలు 2001 ఫిబ్రవరి 12న వాషింగ్టన్, టోక్యో, లండన్, బెర్లిన్ నగరాలలో ఒకేసారి ప్రకటించారు. అంతకుముందు జూన్ 2000లో ప్రకటించిన చిత్తుప్రతి (రఫ్ డ్రాఫ్ట్)కి ఇది కొనసాగింపు. దీనితో మానవ జన్యు సమాచారం దాదాపుగా తెలిసిపోయినట్టే. ఈ జన్యులిపి వల్ల మానవ శరీర నిర్మాణం 30 నుంచి 40 వేల జన్యువుల సముదాయంతో రూపుదిద్దుకున్నదన్న నిజం ధ్రువపడింది. అంతకు ముందు యాభై వేల నుంచి లక్ష జన్యువుల వరకు ఉండొచ్చునని భావిస్తుండేవారు. ఇద్దరు పురుషుల, ముగ్గురు మహిళల డీఎన్ఏ(డీఆక్సీ రైబోన్యూక్లియక్ యాసిడ్) నమూనాల ఆధారంగా ఈ మహత్తర కార్యాన్ని సాధించడమే ఈ ప్రాజెక్ట్ సాధించిన విజయం. జీవశాస్త్ర స్వర్ణయుగం, నైతిక సామాజిక అంశాలు.. మానవ జన్యువుల చర్యల్ని గమనించడానికి, ఆరోగ్య స్థితిలో, అనారోగ్య స్థితిలో జన్యువుల ప్రవర్తనను అధ్యయనం చేయడానికి ఈ ప్రాజెక్ట్ అవసరమవుతుంది. అంతేకాదు, మాలిక్యులర్ జీవశాస్త్రం, జీవరసాయన శాస్త్రం, కణశాస్త్రం, శరీరధర్మ శాస్త్రం లాంటివన్నీ జీనోమ్ ఆధారాల పై ఆధారపడ్డాయి గనక, వీటన్నిటిని మాలిక్యులర్ లైఫ్ సైన్సెస్ అనే గొడుగు కిందికి తీసుకురావడానికి ఈప్రాజెక్ట్ ఉపయోగపడుతుంది. అనేక రకాల వ్యాధుల్ని నివారించుకోవడానికి మాత్రమే కాదు, మానవ శరీరాన్ని కావల్సిన రీతిలో డిజైన్ చేసుకోగలగడానికి, ప్రకృతి సిద్ధంగా వచ్చే అనువంశిక లక్షణాల్ని మార్చుకోగలగడానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడు తుంది. ఇంతటి ఘన విజయం సాధించినందు వల్ల నిజానికి ఈ కాలాన్ని జీవశాస్త్ర యుగం అని అనాలి. అయితే రాగల కాలం జన్యు శాస్త్రాభివృద్ధికి ఇది స్వర్ణయుగం.

# షాబాద్ హత్యలపై సీఎం మాట్లాడరేం?

- పక్క రాష్ట్ర సీఎం స్పందించినా రేవంత్‌కు సమయం లేదా?
- పోక్సో' నిందితులపై ప్రేమా?
- పోలీస్, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉన్మాది మారణకాండ
- హోంమంత్రిగా ఉన్న సీఎం దీనికి బాధ్యత వహించాలి
- సబితాఇంద్రారెడ్డి ధ్వజం
- షాబాద్ బాధిత కుటుంబానికి పరామర్శ




**షాబాద్, జూలై 12:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఆరు వరుస హత్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించలేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో బాధిత కుటుంబాన్ని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి ఆదివారం ఆమె పరామర్శించారు. బాధిత కుటుంబంలో మిగిలిన బాలిక సోదరి మేఘన(దివ్యాంగురాలు)తో మాట్లాడారు. షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి ఇచ్చిన రూ. 5లక్షల చెక్కును ఆమెకు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి సబిత మాట్లాడుతూ పోక్సో కేసు నిందితులపై సీఎంకు అంత ప్రేమెందుకని నిలదీశారు. ఘటనకు పోలీస్‌శాఖ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం కాదా అని ప్రశ్నించారు. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడే పోలీసులు స్పందించి ఉంటే ఇంత మంది ప్రాణాలు పోయేవి కాదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రే హోం మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. నలుగురు ఆడబిడ్డల గొంతులు కోయడం రాష్ట్రంలో భయాందోళన సృష్టిస్తే సీఎంగా ఉన్న రేవంత్ కనీసం ఒక్క మాట మాట్లాడకపోవడం ఏందని నిలదీశారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పడం కాదని, ముందుగా వారిని కాపాడే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పోక్సో కేసులు అత్యధికంగా నమోదవుతుంటే. సీఎం సహా పోలీస్ ఉన్నతాధికారులు ఎందుకు రివ్యూ చేయడం లేదని ప్రశ్నించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని సీఎం ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారని, మన సీఎంకు ఏమైందని నిలదీశారు. బాధిత కుటుంబానికి చెందిన యువతి పేరిట తక్షణమే రూ.కోటి డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

# షాబాద్ ఘటనకు రేవంత్‌దే బాధ్యత

- ప్రభుత్వ వైఫల్యంతోనే ఈ దారుణం
- పోలీస్ అధికారులది బాధ్యతారాహిత్యం
- బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ ఫైర్



**హైదరాబాద్, జూలై 12 :** 'షాబాద్ మారణకాండపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలి. వైకారియస్ లయబిలిటీ సూత్రం ప్రకారం ఆయనపై చర్యలు ఉండాలి' బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రజాధనంతో విలాసవంతమైన భవనాల్లో ఉంటూ, కనీసం మహిళలు, చిన్నారుల భద్రతను పర్యవేక్షించలేక పోవడం దారుణమని పేర్కొన్నారు. ఈ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని, పోలీస్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అమానుషం జరిగిందని ఆదివారం ఎక్స్ వేదికగా ఆరోపించారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులు.. సీఎం రేవంత్‌రెడ్డి బందోబస్తులోనా? లేదా భూ దందాల పర్యవేక్షణలోనో? బిజీగా ఉన్నారా? అని నిలదీశారు. ఈ కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు ఎందుకు హాజరుపర్చలేదు? అతడిని అరెస్టు చేయకుండా నిరోధించిన కారణాలేంది' అని ప్రశ్నించారు. బాధితురాలు, ఆమె తల్లి, మామ వాంగ్మూలాలను 164 సీఆర్‌పీసీ ప్రకారం మెజిస్ట్రేట్ ఎందుకు నమోదు చేయలేదని పేర్కొన్నారు. నిందితుడికి బెయిల్ ఇస్తున్నట్టు బాధితురాలు, ఆమె తల్లి, మామకు తెలిపారా?, నిందితుడి బెయిల్ రద్దు చేయించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహా ఎందుకు తీసుకోలేదు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై స్పందించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, బాధ్యతారహి తంగా వ్యవహరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ టీ రమేశ్‌ను సస్పెండ్ చేశారని, కేవలం చార్జ్ మెమో జారీచేసిన షాబాద్ ఇన్‌స్పెక్టర్ బీ కంఠారెడ్డిని కూడా ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిష నర్ నేతృత్వంలో నెలకు ఎన్నిసార్లు పోక్సో కేసులపై సమీక్షలు జరుపుతు న్నారో? చెప్పాలని పేర్కొన్నారు. పోక్సో కేసుల పర్యవేక్షణలో ఏసీపీ, డీసీపీ, చివరకు సీపీ, డీజీపీ స్థాయి పోలీస్ అధికారులు విఫలమయ్యారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. మహిళా భద్రతపై సమీక్షలు కేవలం కాగితాలకే పరిమితమా అని ప్రశ్నించారు. నిందితుడిని పట్టుకొన్న తర్వాత కేవలం జ్యుడీషియల్ కస్టడీకి పంపి, ఆ తర్వాత 'దైవ కస్టడీ' (ఎన్‌కౌంటర్) పేరుతో ప్రజాగ్రహాన్ని చల్లార్చే ప్రయత్నం చేయడం పోలీసుల బాధ్యతారాహిత్యాన్ని కప్పిపుచ్చలేదని విమర్శించారు.

## అద్దంకివి దిగజారుడు రాజకీయాలు : గోసుల



**హైదరాబాద్, జూలై 12 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోసుల శ్రీని వాస్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శి ంచారు. అద్దంకి దయాకర్.. అబద్ధాల దయాకర్ అని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్య లపై గోసుల తీవ్రస్థాయిలో మండిప డ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన లేకుండా అద్దంకి దయాకర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని గోసుల విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల గురించి మాట్లాడేటప్పుడు తన స్థాయిని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

## రేవంత్ మెప్పుకోసమే వీరేశం కుప్పిగంతులు

**కేసీఆర్, కేటీఆర్‌పై ప్రేలాపనలు..నియోజకవర్గ అభివృద్ధి పట్టదు**

**నీవి.. బ్లాక్‌మెయిలింగ్, దందాలే..నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**



**హైదరాబాద్, జూలై 12 :** 'సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు కోసమే కేసీఆర్, కేటీఆర్‌పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అవాకులు, చెవాకులు పేలుతున్నారు. సూర్యునిపై ఉమ్మివేయాలని చూస్తే అది తన ముఖంపైనే పడుతుందనే విషయాన్ని ఆయన తెలుసుకోవాలి' అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని వీరేశం గాలికొదిలేశారని ఆరోపించారు. గత రెండున్నరేండ్లుగా కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేయని దద్దమ్మ పాలన ఇక్కడ నడుస్తున్నదని మండిపడ్డారు.

# కలం కార్మికులపై కాంగ్రెస్ కక్ష!

- కొత్త నిబంధనలు, జీవోలు తెచ్చి అక్రెడిటేషన్ కార్డుల్లో భారీగా కోత శ్రీ
- 44వేల కార్డులిస్తామని మంత్రి పొంగులేటి ఆర్భాటపు ప్రకటనలు
- ఇప్పటికి 15వేల కార్డులకే ఆమోదం
- సీరియల్‌లా సాగుతున్న కార్డుల జారీ
- మళ్లీ మళ్లీ పాత కార్డుల గడువు పొడిగింపు
- క్యాటగిరీ పేరుతో విభజించి 'కలర్' చిచ్చు
- హక్కుగా రావాల్సిన 'గుర్తింపు కార్డు'లకు ఇన్ని చిక్కులెందుకని జర్నలిస్టుల ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 12 :** కలం కార్మికులపై కాంగ్రెస్ సర్కార్ కక్షగట్టింది. ఎప్పుడూ లేని కొత్త నిబంధనలు, మార్గదర్శకాల పేరుతో అక్రెడిటేషన్ కార్డుల్లో భారీగా కోతలు పెట్టింది. పలు వేదికలపై ఆర్భాటంగా '44వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులిస్తాం' అని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటనలు చేసినా అమలైన దాఖలాల్లేవు. ఇప్పటివరకు అక్రెడిటేషన్ల కోసం 40వేల దరఖాస్తులు చేసుకుంటే, వాటిలో 15వేల కార్డులకే ఆమోదం తెలుపగా, 20వేల కార్డులే జారీ అయ్యాయి. అంటే సగం కార్డులకు సర్కార్ కోత పెట్టింది. అర్హులైన జర్నలిస్టులకు హక్కుగా రావాల్సిన ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇవ్వకుండా కొర్రీలు పెడుతుండటమే గాక 'ఇస్తే తీసుకో.. ఇచ్చినప్పుడు తీసుకో' అన్నట్టు వ్యవహరిస్తుండటంపై జర్నలిస్టుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది.

కార్డుల జారీలో సాగదీతలు..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేండ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం గుర్తింపు కార్డులు ఇవ్వలేకపోయింది. ఈ రెండున్నరేండ్లు గత కేసీఆర్ సర్కార్ ఇచ్చిన కార్డులే కొనసాగాయి. ఇటీవల కొందరికి కొత్త కార్డులిచ్చినా.. పాతకార్డులు(రాని వారికి) ఇంకా చెల్లుబాటవుతున్నాయి. కొత్త కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో జీవో తీసుకొచ్చింది. ఏప్రిల్‌లో దరఖాస్తులు ఆహ్వానించింది. కానీ ఇప్పటివరకు సగం మందికి మాత్రమే కార్డులందాయి. గ్రేడింగ్ విధానం, క్యాటగిరీ పేరిట కార్డులకు భారీగా కోతలు పెట్టింది. 'ఏ' కేటగిరీలో ఉన్న పేపర్లను బీ కేటగిరీ, 'బీ' క్యాటగిరీలోని పేపర్లను 'సీ' కేటగిరీలోకి మార్చి కోతలు పెట్టారు. గతంలో ఎడిషన్ కేంద్రాల్లో డెస్క్, బ్యూరోలో 8 చొప్పున ఉండగా, ప్రస్తుతం అన్ని కలిపి 8కి కుదించారు. నియోజకవర్గ కార్డులను ఎత్తేశారు. లక్ష జనాభా దాటిన మండలాల్లో గతంలో రెండు కార్డులివ్వగా, ప్రస్తుతం ఒక కార్డు మాత్రమే ఇచ్చారు. కేబుల్ చానళ్లకు ఇప్పటివరకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదు. 60కి పైగా కేబుల్ చానల్స్‌కు స్టేట్, జిల్లా కార్డులు అందలేదు. ఇంకా కొందరు ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులకు కార్డులివ్వలేదు. పుణ్యక్షేత్రాలు, దేవాలయాలున్న ప్రాంతాల్లో మూడు ప్రధాన పత్రికల రిపోర్టర్లకు మాత్రమే కార్డులిచ్చారు. ఎలక్ట్రానిక్, మిగిలిన ప్రింట్ మీడియాకు కార్డులివ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం రిపోర్టర్లు, డెస్ జర్నలిస్టులు అనే తేడా లేకుండా అందరికీ ఒకే రకమైన అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసింది. కార్డుల కోటాను పెంచింది. కొత్తగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పనిచేసే వారికి కార్డులిచ్చింది. లక్ష జనాభాకు ఒకటి చొప్పున మండలంలో ఎంత జనాభా ఉంటే అన్ని కార్డులిచ్చింది. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత అక్రెడిటేషన్ కార్డుల సంఖ్యను భారీగా కుదించింది. నూతన అక్రెడిటేషన్ పాలసీ పేరిట జీవో-252 జారీచేసింది. రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డులు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డుల అంటూ రెండు రకాల కార్డులు ఇస్తామంటూ రంగులు మార్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖ గీసింది. అంతేగాక ఇచ్చే కార్డుల సంఖ్య విషయంలోనూ అనేక పరిమితులు విధించింది. ఈ నిర్ణయాన్ని డెస్క్ జర్నలిస్టులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఐ అండ్ పీఆర్ కార్యాలయాన్ని పలుమార్లు ముట్టడించి ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలపై నిరసనలు తెలిపారు. సర్కార్ నిర్ణయాలను ఉపసంహంచుకోవడమే కాకుండా జీవోను సవరించాల్సి వచ్చింది. జీవో-252పై ఉర్దూ జర్నలిస్టులు, పలు సంఘాలు హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ రిట్ పిటిషన్ల విచారణ పూర్తయ్యే వరకు ప్రస్తుత కార్డులు చెల్లుబాటును పొడిగించాలని కోర్టు సర్కార్‌ను ఆదేశించింది. దీంతో అక్రెడిటేషన్ కార్డుల చెల్లుబాటును తరచూ పొడిగిస్తున్నారు.

**రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పిన తర్వాత కూడా రేవంత్ రెడ్డికి సోయి రాలేదు : హరీశ్ రావు**

రేవంత్ రెడ్డి 31 నెలల్లో బూతులు తప్ప విషయం నేర్చుకోలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండా కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఎలా ఆన్ చేస్తారు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ మోటర్లు ఆన్ చేయవచ్చు అనే కనీస అవగాహన ముఖ్యమంత్రికి లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లు ఈ విషయం చెప్పిన తర్వాత కూడా రేవంత్ రెడ్డికి సోయి రాలేదని అన్నారు. ఉన్న విషయం బైటపెడితే రిటైర్డ్ ఇంజనీర్లను జైలులో వేస్తా.. లోపలేస్తా అని రేవంత్ రెడ్డి అంటుండు. నీకేం ప్రాబ్లమ్ అయితుంది..రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పినట్టు మోటార్లు ఆన్ చేసినా.. తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఇంజినీర్లు చెప్పినట్లు మోటార్లు ఆన్ చేసినా.. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ చేసినవి.. చెప్పినవి అబద్ధాలు, దుష్ప్రచారం బైట పడుతుందని నీళ్లు ఇవ్వకుండా అడ్డు పడుతున్నారన్నారు.